రంగారెడ్డి

సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com

T/TG/2024/1225/9690/1229

పేజీలు : 08 వెల: 04/-

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 48, ఎడిటర్ : పోలగోని రాజేష్, బుధవారం 09-4-2025

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

2లో

## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల



## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్8:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు

మిగతా 2లో

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



**అహ్మదాబాద్, ఏప్రిల్8 : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్ల్యుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు.**

నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే

మిగతా 2లో

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్8:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు.

ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో

మిగతా 2లో

## 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్



**హైదరాబాద్,ఏప్రిల్8:** తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ-డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ

మిగతా 2లో

- టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

### - మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్9:** దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు-తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు



- బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం
- పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్8:** దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన

మిగతా 2లో

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం



2లో

- బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం
- బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
- తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

- స్లాట్ రిజిస్టరేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్8:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా

మిగతా 2లో

# 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీ బిఆర్ఎస్

సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం.. ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స!గషసశషు.ష!శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు.

తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

# దేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసిల పట్ల వివక్ష

ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు.

**రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి?**

ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి.

రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.

సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటు-పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో పరుగెడుతున్న కూటమి ప్రభుత్వం

## అభినందన సభలో సోము వీర్రాజు వ్యాఖ్య

**రాజమండ్రి,ఏప్రిల్8 :** రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత డబుల్ ఇంజిన్ సర్కార్ పరిగెడుతోందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పష్టం చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో పొత్తుల విషయంలో రాజకీయ వ్యూహం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన సోము వీర్రాజుకు మంగళవారం రాజమండ్రిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కేవలం రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతారన్నారు.

ఎవరిని ఎక్కడ నొక్కాలో బీజేపీని ఎలా పైకి తీసుకురావాలో.. అమిత్ షా నిరంతరం ఆలోచిస్తూ ఉంటారన్నారు. అయితే అమిత్ షా ఆలోచనలు దేశం కోసం, రాజకీయం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. అవినీతి రాజకీయ నేతలను మనం ఈ దేశంలో బతకనివ్వమన్నారు. ఇదే బీజేపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మనం వైసీపీ అని అందరూ అనుకున్నారని.. కానీ గత వైసీపీ ప్రభుత్వానికి నెల నెల అప్పులు ఇప్పించామన్నారు.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మనం ఏమీ ఇవ్వలేదన్నారు. పదవులు వచ్చినప్పుడు.. రానప్పుడు బాధలున్నా.. దేశం కోసం మనం పని చేయాలని కార్యకర్తలకు సోమ వీర్రాజు పిలుపు నిచ్చారు. ఇక దక్షిణ భారతదేశంలో మనం ఎక్కడా బలహీనంగా లేమని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణ, తమిళనాడులో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు జోస్యం చెప్పారు. ఈ అభినందన కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

ఈ ఎన్నికల్లో టీ-డీపీ మిత్ర ధర్మం పాటించింది. అందులో భాగంగా రెండు స్థానాల్లో ఒకటి బీజేపీకి, మరొకటి జనసేనకు కేటాయించింది. జనసేన నుంచి ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ఎన్నిక కాగా.. మరో స్థానం నుంచి బీజేపీ తరపున సోము వీర్రాజు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో రాజమండ్రిలో సోము వీర్రాజుకు బీజేపీ శ్రేణులు అభినందన సభ ఏర్పాటు- చేశారు. మరోవైపు.. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీ-డీపీ దాని మిత్రపక్షమైన బీజేపీతో కలిసి విజయం సాధించింది. అనంతరం ఎమ్మెల్సీ గా తొలిసారి సోము వీర్రాజు గెలుపొంది. శాసనమండలిలో అడుగు పెట్టిన విషయం విధితమే.

అయితే ఇటీ-వల ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలుత ఉత్తరాంధ్రకు చెందిన పీవీఎన్ మాధవ్ పేరు తెరపైకి వచ్చింది. కానీ చివరి నిమిషంలో సోము వీర్రాజును ఆ పదవి వరించింది. అదీకాక.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి గెలుపొందారు. ఈ నేపథ్యంలో అదే నగరానికి చెందిన సోము వీర్రాజుకు ఈ పదవి చేపట్టారనే ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోంది.

# తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

**- దరఖాస్తు చేసుకున్న వివిధ తయారీ కంపెనీలు**

**హైదరాబాద్,ఏప్రిల్8 :** రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు- ఆబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీ-జీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు- పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు- ప్రొహిబిషన్ అండ్ ఎ-క్సై-సజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# రాప్తాడుకు జగన్ రాక

## భారీ బందోబస్తుతో టెన్షన్

**అనంతపురం,ఏప్రిల్8 :** రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వైపు దూసుకుని వచ్చారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లింగమయ్య ఇటీవల హత్యకు గురయ్యారు. అయితే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి వచ్చారు. ముందుగా ఆయన కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు వీరంగం సృష్టించారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా ఒక్కసారిగా హెలికాప్టర్ వైపు దూసుకెళ్లారు. అడ్డుకోబోయిన సీఐపైనా దాడికి తెగబడ్డారు. అనంతరం హెలికాప్టర్‌పై పడి విండ్ షీల్డ్ పగలకొట్టారు. ఫ్యాన్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పడిపోవడంతో పైలట్ అలర్ట్ అయ్యారు. వైసీపీ కార్యకర్తల నుంచి కాపాడుకునేందుకు పైలట్ వెంటనే టేక్ ఆఫ్ చేశారు. అక్కడ్నుంచి నేరుగా బెంగళూరు వెళ్లిపోయారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జగన్ రోడ్డుమార్గాన బెంగళూరుకు బయలుదేరారు.

ఇకపోతే రాప్తాడు నియోజకవర్గంలో కాకరేపుతోంది.. లింగమయ్య హత్య ఈ ఘటన రాప్తాడు నియోజకవర్గంలో పొలిటికల్ హీట్‌ను పెంచింది.. ఈ హత్యపై రాజకీయ విమర్శలు లేకపోలేదు. నిందితులు రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత దగ్గరి బంధువులు అనే ఆరోపణలు చేస్తున్నారు వైసీపీ నేతలు.. అందుకే లింగమయ్య అంత్యక్రియలకు ఎవరినీ అనుమతించకుండా పోలీసులను పెట్టారని మండిపడ్డారు.. మరోవైపు.. బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. నేరుగా వారి ఇంటికే వెళ్లి పరామర్శించారు.. జగన్ పర్యటనను టీ-డీపీ శ్రేణులు.. లేదా కూటమికి చెందిన పార్టీల శ్రేణులు అడ్డుకునే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో.. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు.. మొత్తంగా వైఎస్ జగన్ పర్యటన.. రాప్తాడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తోంది..

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఏప్రిల్8:** తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది.

కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

# టోల్ చెల్లించమన్నందుకు దాడి

**రంగారెడ్డి,ఏప్రిల్8 :** టోల్ చెల్లించమన్నదుకు ఉద్యోగిపై దాడి చేశారు. టోల్‌ప్లాజా వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై ఓ వాహనదారుడు దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం జరిగింది. టోల్ ఛార్జీ చెల్లించాలని కోరిన తనపై.. వాహనదారుడు దాడికి పాల్పడినట్టు టోల్ ఉద్యోగి తెలిపారు. వాహనదారుడు తనను కాలర్ పట్టుకుని లాక్కెళ్లినట్టు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దాడి ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాహనదారుడిని రాజేంద్రనగర్ కిస్మత్‌పూర్‌కు చెందిన సంతోష్ గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడు ప్రస్తుతం శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

**కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ**

**హైదరాబాద్,ఏప్రిల్8 :** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

**బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్**

**జనగామ,ఏప్రిల్8:** భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు.

భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరేమిటో ప్రజలకు బాగా తెలుసుని అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 8):**గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ ఎంపీడీఓ కు కార్మికులతో కలిసి విన్నతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల వేతనాలు మాత్రమే అకౌంట్లో డబ్బులు వేశారని మరో మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయని వెంటనే అకౌంట్లో వేయాలని ఆయన ఎంపీడీవో గారిని కోరారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదు వెంటనే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. కార్మికులకు పర్మనెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, 26 వేల కనీస వేతనాన్ని ప్రభుత్వం అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మీరు పెట్టిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మిగతావన్నీ ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, శాతవి, డివిజన్ఉపాధ్యక్షులుకె రాజు నాయక్ ,శంకర్ నాయక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేద ప్రజల పాలిట వరం

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 08**కొండమల్లేపల్లి మండలం ధోనియాల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజల పాలిట ఒక వరం అనీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్ ఆన్నారు.పూర్తి వివరాలకు వెళితే సోమవారం రోజున సన్న బియ్యం లబ్ధిదారులు ఇంటి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సన్నబియ్యం పథకం గురించి వారితో చర్చించి ధోనియాల గ్రామంలో వాళ్ళ నివాసంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం భోజనాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్పలపల్లి జితేందర్ యాదవ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో ప్రచారం ఆర్భాటం తప్ప ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ సన్న బియ్యం పథకం మధ్యతరగతి కుటుంబాలకు చాలా ఆసరాగా నిలుస్తుంది అని డబ్బులు పెట్టి కొనలేని స్థితిలో ఉన్నవారికి ఈ యొక్క ప్రభుత్వ పథకం మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం మల్లేష్. కళ్ళు వెంకట్ రెడ్డి. బోడ నరసింహాలి తల అంజయ్య.తాళ్ల సురేష్. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ సిలిండర్, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.



**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ మధ్యతరగతి పేదల ప్రజల నడ్డి విరిచిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోలు డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవని జంగయ్య గౌడ్ ఆరోపించారు.
మళ్ళీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ల పై 50రూ పాయలు పెట్రోలు డీజిల్ లీటర్ కు 2రూపాయలు పెంచటంతో ప్రజలుఆందోళన చెందుతున్నారని అన్నారు.బిజెపి పార్టీ ఎన్నికలసమయంలోమేము కేంద్రంలోఅధికారంలోవస్తే నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు వంట గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగ కుండా ధరలు నియంత్రిస్తాం అనిగొప్పలుచెప్పిన ప్రధానమంత్రిమోడీ కేంద్రంలో రెండవసారి గద్దె నెక్కి నిత్యవసర వస్తువుల ధరలు పెరగ కుండా నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విపలం అయ్యిందన్నారు. పెరిగిన వంట గ్యాస్ సిలిండర్ల ధరలు దృష్టిలో పెట్టుకొని పేదప్రజలపై పెనుభారం పడవద్దని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వంటగ్యాస్ సిలిండర్ పై500రూపాయలు సబ్సిడీ పెద ప్రజల బ్యాంక్ ఖాతాలో ప్రభు త్వం జమచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలను అదు కుంటుంటే బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన వంట గ్యాస్ సిలిండర్ల ధరలు.పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం పై ఉద్యమంచేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమంచాల మండలం ఎస్టి సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్,మంచాల మండల వైయస్ఆర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి, కట్రోత్ బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక బలమే ఎదుగుదలకు తొలిమెట్టు- మంత్రి కోమటిరెడ్డి

**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 8** కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ భధిర విద్యార్థులు గత నెల 28న కేరళలోని త్రివేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మూగ, చవిటి విద్యార్థులకు జాతీయస్థాయిలో కేరళలో నిర్వహించిన పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున కొండమల్లేపల్లి మండలంలోని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల తరఫున కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు. జావలిన్ త్రో ,100 మీటర్ల పరుగు పందెం ,లాంగ్ పుట్ షార్ట్ పుట్ వంటి క్రీడలలో ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుపొందారు. అక్కడి కలెక్టర్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తరఫున బహుమతులు తెచ్చిన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చెవిటి మూగ విద్యార్థుల అయినప్పటికీ చక్కటి ప్రతిభ కనబరిచి అవార్డులు తేవడం అభినందనీయమన్నారు .గెలుపుకు అంగవైకల్యం అడ్డు రాదని బుద్ధి బలమే గొప్పదని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా 20వేల రూపాయలను ఈ సందర్భంగా అందజేశారు. తాను ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా సూచించారు. పాఠశాల నిర్వాహకుడు దార్ల భాస్కర్ మాట్లాడుతూ మా విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలలో, ఆటపాటలలో శిక్షణనిస్తూ తమదైన శైలిలో ముందుకు తీసుకెళు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.







# ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8**చింతపల్లి మండలం, అనాజీపురం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని అనాజిపురం గ్రామ ప్రజలు మంగళవారం చింతపల్లి తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు.హొమాంతాలపల్లి గ్రామ పంచాయతీ నుండి మా అనాజీపురం గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురిఅవుతన్నదని, అనాజీపురం గ్రామంలో మొత్తం 70 నుండి 80 వరకు కుటుంబాలు ఉన్నాయన్నారు. గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన కొంతమంది కలిసి ప్రభుత్వ భూమి దాదాపు 1 ఎకరం భూమిని కబ్జా చేసి చుట్టూ ప్రహారీ గోడ నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆపమని గ్రామ ప్రజలు అడిగితే వారితో గొడవపడుతూ మేము ఇలాగే చేస్తాం మీ దిక్కున్న చోట చెప్పుకో పోండి అని తెగేసి చెబుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి ఇండ్లు ఊరికి చివరన ఉండటంతో వీరి ఇండ్ల వెంట ఉన్న గ్రామ ప్రభుత్వ భూమి దాదాపు 1 ఎకరం భూమిని కబ్జా చేసారని, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. పోలీసులు వచ్చి విచారణ చేసినా పనులను ఆపకుండా అక్రమంగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇది ప్రభుత్వ భూమి, మా గ్రామ పంచాయతీ నూతనంగా ఏర్పడినందున గ్రామ పంచాయతీ కార్యాలయానికి, అంగన్వాడీ కేంద్రానికి, అంబేద్కర్ భవనానికి ఇతర అవసరాలకు భూమి అవసరమవుతుందని,భూమి ఉన్న వారు అక్రమించుకుంటే ప్రభుత్వ భవనాలు ఎక్కడ కట్టాలి గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలు



చాలా మంది ఉన్నారు. ప్రభుత్వ భూమిని వారి కబ్జా నుండి స్వాదీనం చేసుకొని ఇళ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని వినతిపత్రంలో కోరారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం తక్షణమే చేపడుతున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదలచేసి, ప్రభుత్వ భూమి ఎక్కడ వరకు ఉందో సర్వే చేయించి, హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు తహశీల్దార్ ను గ్రామ కార్యదర్శిని కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 8):**గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ ఎంపీడీఓ కు కార్మికులతో కలిసి విన్నతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల వేతనాలు మాత్రమే అకౌంట్లో డబ్బులు వేశారని మరో మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయని వెంటనే అకౌంట్లో వేయాలని ఆయన ఎంపీడీవో గారిని కోరారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదు వెంటనే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.




కార్మికులకు పర్మనెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, 26 వేల కనీస వేతనాన్ని ప్రభుత్వం అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మీరు పెట్టిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మిగతావన్నీ ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, శాతవి, డివిజన్ఉపాధ్యక్షులుకె రాజు నాయక్ ,శంకర్ నాయక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమ్మ కళ్యాణ మహొత్సవం

**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శంకర్ చారి, ఆహ్వాన మేరకు శ్రీ మద్విరాట్ పోతూలూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమ్మ కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహొత్సవానికి గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని హొమం,కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ నిట్టు శ్రీశైలం, విశ్వకర్మ సంఘం పెద్దలు సత్తయ్య చారి, వాడపు చంద్రయ్య చారి,బ్రహ్మచారి,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయికుమార్ చారి, బూత్ అధ్యక్షులు చింతల కృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు అశోక్ రజక, మల్లికార్జున్ చారి, మౌని శివ ముదిరాజ్, కుమార్ అప్ప, టిల్లు రెడ్డి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదోడికి సన్న బియ్యం ఒక వరం

-మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్ యాదవ్

-ప్రతి ఇంటింటికి రేషన్ బియ్యం

-రేషన్ కార్డు ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలి



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 08):. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకం ద్వారా పేదోడి ప్రతి ఇంటింటికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో అయ్యవారు గ్రామంలో గ్రామ సెక్రెటరీ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొప్పు కవిత అంజయ్య, కొప్పు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి దుర్గ వైన్స్ లో చోరీ



**చింతపల్లి,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సమయంలో చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న దుర్గ మద్యం విక్రయ దుకాణంలోకి పైకప్పు ద్వారా ప్రవేశించి నగదు, మద్యం బాటిళ్లను దొంగిలించారు. చోరీకి గురైన సొత్తు విలువ 15 వేల రూపాయలు ఉంటుంది. దుర్గా వైన్స్ లో పనిచేసే క్యాషియర్ గడిగ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఎస్సై మద్యం దుకాణానికి వెళ్లి దుండగులు లోనికి ప్రవేశించి నగదు, మద్యంను దొంగిలించిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి ఎస్సై బీనమోని యాదయ్య తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత

## అధికారులతో టెలి కాన్ఫరెన్స్

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి




**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకంను నూతనంగా ప్రారంభంచడంజరిగందని ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధంచిన మార్గదర్శకాలనుతెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిఅన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకంసంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కిందదరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటేసరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లాకలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకుపొడగించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయములలో ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులోఉన్నాయని పేర్కొన్నారు. పిడి డిఆర్డిఏ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు నోడల్అధికారులుగా ఉన్నారని, బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని,ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" దరఖాస్తుల ప్రక్రియ చింతపల్లి మండల కేంద్రంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఆన్లైన్, ఆఫ్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులనుండి దరఖాస్తులను ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగులు పూర్తిగా పరిశీలించి స్వీకరిస్తున్నారు. దరఖాస్తులు చేసుకునే వారు మీ సేవలో అప్లైచేసి దరఖాస్తు పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తులు స్వీకరణ చివరి తేదీ ఈనెల 14 వ తేదీ అని తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ మెడలో తాళి కట్టిన జమదగ్ని

రేణుక ఎల్లమ్మ మెడలో తాళి కట్టిన జమదగ్ని

-డప్పు సప్పులతో అమ్మవారిని ఊరేగింపు

-అమ్మవారిని తమ కోరికలు తీర్చాలని మొక్కులు

-చింతపట్లలో బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

-రాచకొండ రుచులు, గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమం

-భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు, నవ్విద్యం





యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 08): . మండల పరిధిలో చింతపట్ల గ్రామములో, గత మూడు రోజులుగా గ్రామ పెద్దల సహకారంతో వస్పరి భాషా దంపతులతో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి భక్తులు ఆలయానికి వివాహ వేడుకలకు వందలాదిమంది తరలివచ్చారు. అర్చకుడు వస్పరి నర్సింహ ఎల్లమ్మ జమదగ్ని కి జిలకర బెల్లం పెట్టి, ఆమె మెడలోని తాళి కట్టించారు. భాజా, భజంత్రీలతో కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

**భర్త మాట తప్పని రేణుక ఎల్లమ్మ**

హిందువుల దేవుళ్లలో రేణుక ఎల్లమ్మను భక్తులందరూ ప్రత్యేకంగా పూజిస్తారు. తన భర్త ఆజ్ఞ మేరకు తన కొడుకుకు తన తల నరికిన, తన తండ్రి పేరు చెప్పకుండా సకల కష్టాలు అనుభవించిన, ఆమెను చివరిలో పరుశరాముడే ఎల్లమ్మ తల్లిని అర్థం చేసుకొని తన తల్లిని కష్టపెట్టిన అనుభవాలను గుర్తు తెచ్చుకొని ఎంతో బాధపడ్డ సంగతి ప్రజలందరికీ తెలిసింది. కాబట్టి రేణుక ఎల్లమ్మను, కష్టాలు ఉన్న ప్రతి భక్తుడు ఆమెను ప్రత్యేకంగా పూజిస్తారు. గ్రామ ప్రజలకి మంచి జరగాలని, ఒక ఇంటికి మంచి జరగాలని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం ప్రతి ఒక్కరూ జరిపిస్తారు. అందుకే ఆమె చరిత్రలో నిలిచిపోయింది. భక్తులు తమ కోర్కెలు మ్రొక్కులు చెల్లించుకున్నారు. చింతపట్లలో బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళుతున్న మహిళలు ఆకర్షణగా నిలిచాయి. బోనాలు తయారు చేసుకుని మహిళలు ఆలయానికి తరలివచ్చారు. రాచకొండ రుచులు, పెద్దల సహకారంతో కళ్యాణానికి వచ్చిన భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అమ్మవారికి కట్నాలు కానుకలు సమర్పించారు. ఈ సంవత్సరం అమ్మవారి దయతో భాగ వర్షాలు పడి, ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలని అమ్మవారిని మ్రొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లిక్కిసరిత పాండురంగారెడ్డి, పెండ్యాల పద్మ చంద్రయ్య, లిక్కి నర్సింహారెడ్డి, కాయితి శ్రీనివాస్ రెడ్డి, అమృత సాగర్, సింగారం వెంకటయ్య, కాకులారం జగన్, కాకులారం దాస్, గోరిగే బీరప్ప , సిహెచ్ సత్యం, గ్రామ సెక్రెటరీ రవికుమార్ రెడ్డి, ఒగ్గు కళాకారులు , గ్రామ సంఘం మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోషణపక్షం నిర్వహణపై అధికారులతో సమావేశం



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8** పోషణపక్షం కార్యక్రమ నిర్వహణ సందర్భంగా చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుబాయి పోషణ పక్షం షెడ్యూల్ వివరించారు. ఏప్రిల్ 8వ తేదీనుండి 22 తేది వరకు అన్ని గ్రామాలలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో లైన్ డిపార్ట్మెంట్స్ అందరూ కలిసి లోప పోషణ నివారించడం కోసం కృషి చేయాలని వివరించారు . బిడ్డ యొక్క మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత , ఎస్ ఎస్ ఎఫ్ పి పైన అవగాహన, కిశోర బాలికల రక్తహీనత గురించి వివరించారు. పక్షం రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల షెడ్యూల్ తెలియచేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమాన్ని పర్యవేక్షించే అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఏ థీమ్ తో ముందుకు సాగాలనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ రమాకాంత్ శర్మ , మండల అభివృద్ధి అధికారి సుజాత,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి , ఏపిఎం విజయ లక్ష్మి , సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, పద్మావతి పాల్గొన్నారు.


# తన ఆస్తిపై కీలక ప్రకటన చేసిన బిల్‌గేట్స్.. పిల్లలకు ఎంత శాతమో తెలుసా? మిగితాదంతా విరాళం!



బిల్ గేట్స్-మెలిండా ఫ్రెంచ్ గేట్స్ లకు 27 సంవత్సరాల వివాహంలో ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెద్ద కూతురు జెన్నిఫర్ కేథరీన్ గేట్స్ (28), కొడుకు రోరీ జాన్ గేట్స్ (25), కూతురు ఫోబ్ అడెలె గేట్స్ (22) ఉన్నారు. పీపుల్ మ్యాగజైన్ ప్రకారం.. బిల్-మెలిండా తమ పిల్లలందరూ ఉన్నత పాఠశాల నుండిమైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఎప్పుడూ ఏదో ఒక విషయంలో వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. కొన్నిసార్లు అతని బిలియన్ల రూపాయల ఆస్తుల గురించి, కొన్నిసార్లు అతని భార్య మెలిండాతో విడాకుల గురించి, మరియు కొన్నిసార్లు అతని దాతృత్వం గురించి. కానీ ఇప్పుడు బిల్ గేట్స్ తన సంపదలో ఒక శాతం మాత్రమే తన పిల్లలకు వదిలివేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించి ప్రజలను ఆశ్చర్యపరిచాడు. తన పిల్లలు సంపదను వారసత్వంగా పొందడం కంటే స్వయంగా విజయం సాధించాలని తాను కోరుకుంటున్నానని ఆయన చెప్పుకొచ్చాడు.అయితే, మైక్రోసాఫ్ట్‌ను స్థాపించిన వ్యక్తికి, అతని నికర విలువలో ఒక భాగం కూడా బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. బిల్ గేట్స్ సంపద %వి%162 బిలియన్లు (సుమారు రూ. 13,900 బిలియన్లు) అలాగే 1 శాతం %వి%1.62 బిలియన్లు అవుతుంది. వారసత్వం లేకపోయినా, ముగ్గురు పిల్లల సంపద వారిని అత్యంత ధనవంతులైన వ్యక్తులలో అగ్రస్థానంలో నిలిపింది.తన పిల్లలు మంచి విద్య, పెంపకాన్ని పొందారని, కానీ ఇప్పుడు వారు తమ సొంత గుర్తింపును ఏర్పరచుకోవాలని బిల్ గేట్స్ ఒక పాడ్‌కాస్ట్‌లో అన్నారు. ఇది రాజ వంశం కాదు, నేను వారిని మైక్రోసాఫ్ట్ నడపమని అడగడం లేదు. వారు సొంతంగా డబ్బు సంపాదించుకుని విజయం సాధించడానికి ఒక అవకాశం ఇవ్వాలనుకుంటున్నాను. పిల్లలు స్వయంగా కష్టపడి పనిచేయడం ద్వారా ముందుకు సాగాలన్నారు. 69 ఏళ్ల బిల్ గేట్స్ ఇంతకుముందు కూడా తన సంపదనంతా తన పిల్లలకు ఇవ్వడం 'తప్పు' అని అన్నారు.తన మొత్తం సంపదను తన పిల్లలకు ఇవ్వకూడదని డైలీ మెయిల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లలందరికీ ఒక్కొక్కరికి 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 83 కోట్లు) మాత్రమే ఇస్తానని ఆయన చెప్పారు. పిల్లలకు ఎక్కువ డబ్బు ఇవ్వడం వారికి మంచిది కాదని చెప్పుకొచ్చారు.. బిల్ గేట్స్ తన 155 బిలియన్ డాలర్ల సంపదలో ఎక్కువ భాగాన్ని విరాళంగా ఇస్తామని ఇప్పటికే స్పష్టం చేశారు.బిల్ గేట్స్-మెలిండా ఫ్రెంచ్ గేట్స్ లకు 27 సంవత్సరాల వివాహంలో ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెద్ద కూతురు జెన్నిఫర్ కేథరీన్ గేట్స్ (28), కొడుకు రోరీ జాన్ గేట్స్ (25), కూతురు ఫోబ్ అడెలె గేట్స్ (22) ఉన్నారు. పీపుల్ మ్యాగజైన్ ప్రకారం.. బిల్-మెలిండా తమ పిల్లలందరూ ఉన్నత పాఠశాల నుండి పట్టభద్రులయ్యే వరకు విడాకులను వాయిదా వేశారు. ఈ జంట 2021లో విడిపోయారు. వారి ముగ్గురు పిల్లలు కూడా వారి పెంపకంలో ఎక్కువ భాగం వెలుగులోకి రాలేదు. ఆమె తోబుట్టువులలో ఫోబ్ మాత్రమే ప్రజా జీవితంలో కనిపిస్తుంది. ముగ్గురు తోబుట్టువులు, వారి తండ్రిలాగే, సియాటిల్‌లోని ప్రతిష్టాత్మక లేక్‌సైడ్ స్కూల్‌లో విద్యను అభ్యసించారు. జెన్నిఫర్ గేట్స్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ డిగ్రీని, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి మానవ జీవశాస్త్రంలో డిగ్రీని పొందారని పీపుల్ నివేదికలు చెబుతున్నాయి. జెన్నిఫర్ మే 2024లో మౌంట్ సినాయ్‌లోని ఇకాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ నుండి పట్టభద్రురాలైంది. మౌంట్ సినాయ్‌లో తన వైద్య వృత్తిని ప్రారంభించారు. జెన్నిఫర్ కూడా ఒక ప్రొఫెషనల్ ఈక్వెస్ట్రియన్.

# చికెన్ తిన్న తర్వాత వీటిని అస్సలు తినకండి..

చికెన్ తినడం ఆరోగ్యానికి మంచిదే కానీ అది తిన్న తర్వాత ఏవైనా ఆహారాలు తింటే ఆరోగ్య సమస్యలు కలిగే అవకాశం ఉంటుంది. కొన్ని పదార్థాలు జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపి గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలకు కారణమవుతాయి. అందుకే చికెన్ తిన్న తర్వాత ఈ విషయాల్లో జాగ్రత్త అవసరం.



చికెన్ తిన్న తర్వాత వీటిని అస్సలు తినకండి.. షాకింగ్ విషయాలు %చికెన్ తినడం ఆరోగ్యానికి మంచిదే కానీ.. అది తిన్న తర్వాత కొన్ని ఆహారాలు తింటే సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీటిని పాటించకపోతే గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. 2022లో ఇండియన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రోటీన్–కాల్షియం కలయిక జీర్ణవ్యవస్థ మీద ఒత్తిడి తీసుకొస్తుంది.

ఇప్పటి కాలంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలా మంది తాము తినే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు అందేందుకు మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తున్నారు. ప్రోటీన్ కోసం చికెన్, పాలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటున్నారు. కొంతమంది వారానికి ఒక్కసారి లేదా రెండుసార్లు కాకుండా ప్రతిరోజూ చికెన్ తింటున్నారు. కానీ కొన్ని ఆహారాలతో కలిపి చికెన్ తినడం వల్ల సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చికెన్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో పాలలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఈ రెండూ కలిపితే జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలో గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రోటీన్–కాల్షియం కలయిక జీర్ణవ్యవస్థను బలహీనంగా మార్చుతుంది.

చికెన్ తిన్న వెంటనే స్వీట్లు తినడం వల్ల శరీరానికి మంచిది కాదు. స్వీట్లు, పండ్ల రసాల్లో ఉండే అధిక చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది అలసటకు కారణమవుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ఈ పరిస్థితిని షుగర్ స్పైక్ అని అంటుంది.

చికెన్ బిర్యానీ తినేటప్పుడు చాలా మంది నిమ్మరసం జోడిస్తారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం నిమ్మకాయ లేదా నారింజ వంటి ఆమ్ల పండ్లను చికెన్‌తో కలిపి తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి.



ఈ పండ్లలో ఉండే ఆమ్లాలు కడుపులోని జలాలతో కలిసితే ఆమ్లతను పెంచుతాయి. 2021లో జర్నల్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ తెలిపిన వివరాల ప్రకారం ఇది జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చికెన్ తిన్న వెంటనే వడలు, చిప్స్ లేదా ఇతర వేయించిన పదార్థాలు తినడం మంచిది కాదు. ఇవి త్వరగా జీర్ణం కావు. అధిక కొవ్వు శరీరంలో ఉబ్బరం, బద్ధకం లాంటి సమస్యలను కలిగిస్తుంది.

చాలా మంది మద్యం తాగేటప్పుడు చికెన్ తింటారు. కానీ చికెన్ తినడానికి ముందు లేదా తిన్న తర్వాత మద్యం తాగితే కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. చికెన్ తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ దానితో పాటు తినే ఇతర ఆహారాలు కూడా శరీరానికి మేలు చేయాలి. సరైన ఆహారంతో చికెన్ తింటే ఆరోగ్య సమస్యలు నివారించవచ్చు. శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా అందుతాయి.

# ఈ పండ్లు మీ ఊపిరితిత్తులకు శ్రీరామ రక్ష.. తప్పక తీసుకోవాలి!





ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా అవసరం. ముఖ్యంగా శరీరంలో కొన్ని భాగాలు మొత్తం ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ అవయవాలను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. వాటిల్లో ఊపిరితిత్తులు ముఖ్యమైనవి. వీటిని ఆరోగ్యంగా ఉంచడంలో ఈ కింది పండ్లు చాలా కీలక పాత్ర పోషిస్తాయి..

మన శరీరంలోని ప్రతి భాగం సరిగ్గా పనిచేయాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా అవసరం. కాబట్టి మన రోజువారీ ఆహారపు అలవాట్లను కాపాడుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రతిరోజూ కొన్ని సహజ ఆహారాలు తప్పక తీసుకోవాలి. వాటిల్లో పండ్లది సింహభాగం. ముఖ్యం పండ్లలో కొన్ని ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వాటి పనితీరును మరింత బలోపేతం చేయడానికి బలేగా సహాయపడతాయి. మరి ప్రతిరోజూ ఎలాంటి పండ్లు తీసుకోవాలి? ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..

**అనాస పండు**

ఈ పండులో బ్రోమెలైన్ అనే సహజంగా లభించే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల వాపును నియంత్రిస్తుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీనిలోని మాంగనీస్ వంటి ఖనిజాలు కణజాలాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

**బొప్పాయి**

బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ పండు తినడం ద్వారా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పునరావృతమయ్యే అనారోగ్యాలను నివారించవచ్చు. ఎందుకంటే దీని ఔషధ గుణాలు ఇన్ఫెక్షన్లను నివారించడంలో కూడా సహాయపడతాయి. ఈ పండు మన ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, కివి పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యలు కూడా తగ్గుతాయి.

స్ట్రాబెర్రీ

ఇందులో కణజాలాలను రక్షించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుంది. స్ట్రాబెర్రీలు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ రాడికల్స్‌ను అరికడతాయి.

పుచ్చకాయవేసవిలో ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది ఊపిరితిత్తులకు చాలా మంచిది. ఇందులో ఉండే లైకోపీన్, విటమిన్ సి వంటి పోషకాలు అవయవాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పుచ్చకాయ తినడం వల్ల శరీరంలో తేమ నిలిచి ఉండి, వాపు తగ్గుతుంది.

**మామిడి పండు**

మామిడిపండు సాధారణంగా అందరికీ ఇష్టం. ఇందులో బీటా–కెరోటిన్, విటమిన్ ఎ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఊపిరితిత్తులను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. వాటి పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

**దానిమ్మ**

ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలు ఊపిరితిత్తుల కణాలను బలోపేతం చేస్తాయి. వాతావరణంలోని హానికరమైన వాయువుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. అందువల్ల, దానిమ్మ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

నారింజ

ఈ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వైరస్లు, బ్యాక్టీరియా నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నారింజ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శ్వాసకోశ వ్యవస్థ కూడా బలపడుతుంది. ఇది తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండ్లను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి.శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది.



## హ్యాపీ లైఫ్ కోసం 6 చిన్న అలవాట్లు..

ప్రస్తుత రోజుల్లో మన జీవిన విధానంలో నిత్యం పరుగులు తీయాల్సి వస్తోంది. ఉద్యోగ ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు, సోషల్ మీడియా ప్రెజర్.. ఇలా ప్రతిదీ మనపై ఒత్తిడిని పెంచేస్తోంది. ఇలాంటి సమయంలో మనస్సుకు విశ్రాంతిని కలిగించే.. మనలోని మంచి కోణాన్ని బయటకు తీసే కొన్ని అలవాట్లు ఎంతో ఉపయోగపడతాయి. ఇవి చిన్నవి అయినా జీవితాన్ని మారుస్తాయి.

%మనం రోజు పొడవునా ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలతో గడుపుతూ ఉంటాం. ఇవి మన కళ్లపైనే కాకుండా మెదడుపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. కనీసం రోజులో కొన్ని గంటలు స్క్రీన్‌లకు దూరంగా ఉండండి. ఈ టైమ్‌ను మీరు వ్యక్తిగత అభివృద్ధి కోసం వినియోగించుకోండి. శరీరానికి, మనస్సుకి విశ్రాంతి ఇవ్వడం చాలా అవసరం.

ఒక మంచి బుక్‌ని చదవడం వల్ల కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా మన ఆలోచనా శక్తి పెరుగుతుంది. ప్రతి రోజు కొంత సమయం పుస్తకాల కోసం కేటాయించండి. ఫిక్షన్, నాన్ ఫిక్షన్, ఆత్మవికాసం వంటి విభాగాల్లో మీకు నచ్చినది ఎంచుకుని చదవడం మొదలుపెట్టండి. ఇది ఒత్తిడిని తగ్గించి మనశ్శాంతిని కలిగిస్తుంది.

నేచర్ అంటేనే ఓ ఔషధం లాంటిది. పచ్చని చెట్లు, పూలు, పక్షులు, స్వచ్ఛమైన గాలి ఇవన్నీ మనకు శాంతిని ఇస్తాయి. రోజూ కనీసం అరగంటైనా బయటకు వెళ్లి ప్రకృతిని ఆస్వాదించండి. ఇది మనలో మానసిక ఉల్లాసాన్ని పెంచుతుంది. బయట గాలిలో నడవడం, పక్కన ఉండే పార్క్‌కి వెళ్లడం వంటి చిన్న అలవాట్లతోనే మెరుగైన ఫలితాలు పొందవచ్చు.

ఈ రోజుల్లో ఫోన్ ద్వారా కమ్యూనికేషన్ ఎక్కువైపోయింది. కానీ నిజమైన సంబంధాలు ముఖాముఖి సంభాషణలతోనే బలపడతాయి. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఫోన్ లో కాకుండా ఎదురెదురుగా మాట్లాడటానికి ప్రయత్నించండి. మీ భావాలను స్పష్టంగా వ్యక్తీకరించే ఈ అలవాటు ఎమోషనల్ బాండింగ్‌ను బలంగా నిలబెడుతుంది.

ధ్యానం అనేది మనసు కోసం వ్యాయామం లాంటిది. ఇది శరీరాన్ని విశ్రాంతి పరుస్తుంది, మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. ఉదయం లేదా సాయంత్రం రోజుకు 10 నిమిషాలైనా ధ్యానానికి కేటాయించండి. దీని వల్ల మీరు ఎక్కువగా ఫోకస్ చేయగలుగుతారు, ఒత్తిడి తగ్గుతుంది. దీర్ఘకాలంలో ఇది జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

పనుల తొందరలో మనకి ఇష్టమైన విషయాలు మర్చిపోతుంటాం. కానీ అవే మనలో కొత్త ఆలోచనల్ని తీసుకుస్తాయి. మీరు చిన్నప్పుడు ఇష్టపడిన పుస్తకాలు చదవడం, పేయింటింగ్, సంగీతం, నాట్యం లాంటి హాబీలను మళ్లీ చేసేందుకు ప్రయత్నించండి. ఇవి మనసుకు శాంతిని ఇస్తాయి, సంతోషంగా ఉండేలా చేస్తాయి.

ఈ అలవాట్లన్నింటినీ మీ జీవితంలో అమలు చేస్తే మీరు మరింత ఆనందంగా, ఆరోగ్యంగా జీవించవచ్చు. పనుల ఒత్తిడిలో మిమ్మల్ని మీరు మరిచిపోవద్దు.

# బెల్లీ ఫ్యాట్ కరిగించే టాప్ బెస్ట్ కూరగాయలు ఇవే..!



పొట్టపై కొవ్వు పేరుకోవడం చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. దీన్ని తగ్గించాలంటే సరైన ఆహారపు అలవాట్లు చాలా అవసరం. కొవ్వును కరిగించడంలో సహాయపడే కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు ఉన్నాయి. వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే బెల్లీ ఫ్యాట్ తగ్గించడం సులభమవుతుంది. బెల్లీ ఫ్యాట్ కరిగించే టాప్ బెస్ట్ కూరగాయలు ఇవే..! వీటిని వెంటనే మీ డైట్ లో చేర్చండి..!అధిక బరువుతో బాధపడేవారిలో ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం అనేది చాలా సాధారణంగా కనిపించే సమస్య. దీనికి ప్రధాన కారణాలు ఆరోగ్యానికి హానికరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం. ఈ సమస్యను పరిష్కరించాలంటే ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించడమే కాదు.. తినే ఆహారాన్ని కూడా సరిగ్గా ఎంచుకోవాలి. కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు పొట్టకు సంబంధించిన కొవ్వును తగ్గించడంలో విశేషంగా సహాయపడతాయి. వాటిలో ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


కీర

దోసకాయ

దోసకాయలు నీటిని అధికంగా కలిగి ఉంటాయి. ఇది శరీరానికి తేలికగా ఉండే ఆహారం. ఇందులో ఉన్న తక్కువ కేలరీలు, అధిక నీరు కారణంగా తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. తద్వారా ఎక్కువ తినాలనిపించదు. ఇది బరువు తగ్గేందుకు సహకరించడమే కాకుండా.. బెల్లీ ఫ్యాట్ కరిగించడంలోనూ సహాయపడుతుంది. దోసకాయను రసం, సలాడ్, చట్నీ, కూరల రూపంలో తీసుకోవచ్చు.

# పంజాబ్‌కు మూడో విజయం





ఐపిఎల్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఇది మూడో గెలుపు కావడం విశేషం. ఇక చెన్నై ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింటిలో పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 42 బంతుల్లోనే 9 సిక్సర్లు, ఏడు ఫోర్లతో 103 పరుగులు చేశాడు. మిగతా వారిలో శశాంక్ సింగ్ 36 బంతుల్లో 52 (నాటౌట్), మార్కో జాన్సన్ 19 బంతుల్లో 34 (నాటౌట్) రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 201 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (36), డెవోన్ కాన్వే (69) రాణించినా ఫలితం లేకుండా పోయింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్(%ూబఅయిుఎ ఖఱఅస్త్రం%) మళ్లీ గెలుపు బాట పట్టింది. ముల్లనూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య(103) మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసిన పంజాబ్.. మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 201కే కట్టడి చేసింది.: ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్(%ూబఅయిుఎ ఖఱఅస్త్రం%) మళ్లీ గెలుపు బాట పట్టింది. ముల్లనూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య(103) మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసిన పంజాబ్.. మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 201కే కట్టడి చేసింది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించని సీఎస్కే మళ్లీ విఫలమైంది. ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్), ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) పోరాడారు. ఆఖర్లో ఎంఎస్ ధోనీ(22) ధనాధన్ ఆడినా ఓటమి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై.. బ్యాటింగ్‌లో ఉతికారేయలేక వరుసగా మూడో ఓటమి మూటగట్టుకుంది. %సొంత ఇలాకాలో పంజాబ్ కింగ్స్ పంజా విసిరింది. రాజస్థాన్ చేతిలో ఓటమి నుంచి తేరుకున్న పంజాబ్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించి.. మ్యాచ్‌ను సొంతం చేసుకుంది ప్రియాన్స్ ఆర్య() విధ్వంసక శతకం.. శశాంక్ సింగ్(54 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచిన్ రవీంద్ర(36) ధాటిగా ఆడాడు.కానీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(1) ఫెర్గూసన్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 62 వద్ద రెండో వికెట్ పడడంతో.. ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్)లు మూడో వికెట్‌కు 90 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే.. దూబేను బౌల్డ్ చేసిన ఫెర్గూసన్ చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్ ధోనీ(22), 19వ ఓవర్లో 4, 6 బాదడంతో సీఎస్కే స్కోర్ 190 దాటింది. యశ్ ఠాకూర్ వేసిన 20వ ఓవర్ తొలి బంతికే ధోనీ ఔటయ్యాడు. ఆఖరి ఓవర్లో 9 రన్స్ మాత్రమే రావడంతో చెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

ాంతమైదానంలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(103) విధ్వంసక సెంచరీ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ 39 బంతుల్లోనే శతకంతో గర్జించాడీ హిట్టర్. క్రీజులో ఉన్నంత సేపు ఫోర్లు, సిక్సర్లతో సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడీ యంగ్‌స్టర్. పవర్ ప్లేలోపే 3 కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను ఆదుకున్న ప్రియాన్ష్.. 19 బంతుల్లోనే ఐపీఎల్‌లో తొలి అర్ధ శతకం బాదాడు.

%ఆ తర్వాత శశాంక్ సింగ్(54 నాటౌట్)జతగా కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మరో 20 బంతుల్లోనే సెంచరీకి చేరువైన ప్రియాన్ష్ ఈ మెగా టోర్నీలో అత్యంత వేగవంతమైన వంద బాదిన నాలుగో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఇక డెత్ ఓవర్లలో మార్కో యాన్సెన్(34 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో పంజాబ్ స్కోర్ 19 ఓవర్‌కే రెండొందలు దాటింది. పథిరన వేసిన ఆఖరి ఓవర్లో శశాంక్ ఒక సిక్సర్ బాదగా.. చివరి బంతికి 3 రన్స్ తీశారు. దాంతో పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ కొట్టింది.

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 6 | 1.03 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 6 | 1.01 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# తక్కువ ఖర్చుతో సెలవుల్లో ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ బీచ్‌లు ఇవే!





వేసవి సెలవులొచ్చాయంటే.. కొందరు పల్లెటూర్లకు పయనమవుతున్నారు. ఇంకొందరు టూర్లు ప్లాన్ చేసుకొని హాయిగా ప్రయాణాలు చేస్తున్నారు. వీలైతే ఈ సమ్మర్‌లో ఈ బీచ్‌లకు వెళ్లండి. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసాలు కావాలి. బడ్జెట్ కూడా ఎక్కువ అవుతుంది. భారతదేశంలో ఉన్న బీచ్‌లు చూస్తే చాలు ప్రపంచంలో ఉన్న భిన్నమైన బీచ్‌లన్నింటినీ చుట్టేసినట్టే. ఈ సమ్మర్ మీకు మెమరబుల్‌గా మిగలాలంటే ఈ బీచ్‌లను కచ్చితంగా చూడాలి. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబర్ దీవుల్లో ఈ బీచ్‌ని నిశ్శబ్దానికి పర్యాయపదంగా చెప్తారు. స్కూబా డైవింగ్, ట్రెక్కింగ్, వాటర్‌గేమ్స్, వంటి ఎన్నో సాహస క్రీడలను ఇక్కడ ప్రయత్నించవచ్చు. ఇటు వెళ్తే ఒకటి రెండు రోజులు కాదు. వారం రోజుల పాటు తిరిగినా పూర్తవ్వని చూడదగ్గ ప్రదేశాలున్నాయి. సముద్రపు ఏనుగుల మీద స్వారీ అయితే చెప్పనక్కర్లేదు.

**మరారి బీచ్ :**
కేరళలో ఉన్న ప్రతీ బీచ్ అందమైందే. అలప్పిలో ఉన్న మరారి బీచ్ పట్టణానికి నాలుగు వైపులా విస్తరించి ఉంటుంది. నగరానికి దగ్గరగా ఉండడం వల్ల విదేశీయుల తాకిడి ఎక్కువ ఉంటుంది. ఒక్కసారి ఈ బీచ్‌కి వెళ్తే మైమరిచి.. ఈ ప్రపంచం నుంచి వేరే ప్రపంచానికి వెళ్తారు. ఖరీదైన రిసార్టులు ఇక్కడ ఉంటాయి. అవి స్వర్గాన్ని తలపిస్తాయి.


**మహాబలిపురం బీచ్ :**
మన దేశంలో ఉన్న అత్యంత పరిశుభ్రమైన బీచ్‌లలో ఇది ఒకటి. నిత్యం ఆకట్టుకునే పర్యాటకులు, రకరకాల వంటకాలు, కలర్‌ఫుల్ కార్యక్రమాలు బాగుంటాయి. సాయంత్రం అలల మీద సర్ఫింగ్ చేస్తుంటే చూడాలి గానీ అక్కడినుంచి రావాలనిపించదు. ఇవన్నీ ఇలా ఉంటే.. పాండవుల రథాల వంటి ఏడవ శతాబ్దానికి చెందిన ఎన్నో చారిత్రక ఆధారాలు ఇక్కడ ఉన్నాయి.

**ఒరిస్సా బీచ్ :**
గోపాల్‌పూర్ బీచ్.. ఇది ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. గిరిజనులుండే ఈ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉంటుంది. చుట్టూ హిందూ దేవాలయాలు, పురాతన కట్టడాలున్న ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఇక్కడ పోర్టులోని లైట్‌హౌజ్ అన్నింటికన్నా ప్రత్యేకం.

**ఆర్కే బీచ్ :**
విశాఖపట్టణంలోని ఆర్కే బీచ్ గురించి తెలుగు ప్రజలకు చెప్పనక్కర్లేదు. మనకు దగ్గరలో ఉన్న అతిపెద్ద బీచ్ ఇదే. ఈ బీచ్ చుట్టూ మ్యూజియంలు, గార్డెన్స్, గేమింగ్ జోన్‌లు ఇలా ఎన్నో సదుపాయాలున్నాయి. విశాఖపట్టణానికి వెళ్తే ఆర్కే బీచ్‌తో పాటు కైలాసగిరి, అరకు, బొర్రాగుహలు ఇలా చాలా పర్యాటక ప్రాంతాలను చుట్టేసి రావొచ్చు.

**గోవా బీచ్ :**
మానసిక ప్రశాంతత కోసం ఈ మధ్య కాలంలో చాలామంది వెళ్తున్న ప్రాంతం గోవా. ఒక్కటా రెండా వందల సంఖ్యలో బీచ్‌లున్న ప్రాంతం గోవా. అక్కడి భిన్న వాతావరణం సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. గేమ్స్, డీజే నైట్స్ కొత్త లోకాల్లోకి తీసుకెళ్తాయి.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!



గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది.
గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర ముని స్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బేడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి. గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి. కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

## వేసవిలో టూర్లు ప్లాన్ చేస్తున్నారా.. ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోండి!



సెలవులొచ్చాయి. ఎండలు దంచి కొడుతున్నాయి. ఎన్ని ఎండలుంటే ఏంటి సమ్మర్ టూర్లు వేయకపోతే మనసు ప్రశాంతంగా ఉండదు కదా!పర్లేదు. వేసవిలో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

-ప్రయాణమే కదా ఎంజాయ్ చేస్తే పర్లేదు. ఎండలే కదా అని నిర్లక్ష్యం చేయకండి. జాగ్రత్త పడకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వడదెబ్బ తగిలి మంచానికెక్కాల్సి వస్తుంది.

-వేసవిలో దాహం ఎక్కువే అవుతుంది.కాకున్నా సరే నీళ్లు ఎంత ఎక్కువ తాగితే అంతమంచిది. ఇది చాలా ముఖ్యం. నీళ్లు ప్రయాణపు అలసట నుంచి దూరం చేయడమే కాకుండా శరీరాన్ని వాతావరణపు మార్పులు తట్టుకునేలా చేయగలవు.

-ప్రయాణమంటేనే చిరుతిండ్లు అంటారు చాలామంది. అది సహజం కూడా. కానీ ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. అసలే ఎండాకాలం ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను, కాయలను తీసుకోవాలి. ముఖ్యంగా పుచ్చకాయ, కీరదోస వంటివాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంతలాభం.

-ఎండలకు చర్మం మండిపోతుంది. దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రయాణాలేంటో కానీ చర్మం పాడైపోయి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎండలో వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్, లోషన్ వంటివి రుద్దుకోవడం మరిచిపోవద్దు. అవి మీ చర్మాన్ని కాపాడుతాయి.

-సెలవులు ఉన్నప్పుడు బాగా నిద్రపోవాలనుకుంటాం. కానీ తిరిగి అలిసిపోతాం. కొత్త ప్రదేశాల్లో నిద్రకూడా పట్టదు. కానీ నిద్ర అవసరం. చాలాముఖ్యం కూడా. బాగా నిద్రపోయి శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వండి. సుదూర ప్రయాణాలను సురక్షితంగా చేసి ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేయండి

## ఎండలకు దూరంగా వెళ్లాలనుకుంటున్నారా.. అయితే ఈ పర్యాటక ప్రదేశాలు మీ కోసమే!



మన దేశంలో ప్రజలు ఫ్యాన్ల గాలికి సరిపడక, కూలర్లు, ఏసీలు అంటూ వెతుక్కుంటున్నారు. చల్ల గాలికోసం వెతుకుతున్నారు. ఇంత హాట్ సమ్మర్‌లో కూడా అక్కడమాత్రం జీన్స్, స్వెటర్స్, షూస్ తప్పని సరిగా వేసుకోవాలి. లేకపోతే చలికి గజగజ వణికిపోవాల్సి వస్తుంది. ఆ ప్రదేశాలేంటి.. వాటి ప్రత్యేకతలేంటో చదివేయండి. ఎండలు మండిపోతున్నాయి. ముఖాలు మాడిపోతున్నాయి. వేడిని తట్టుకోలేక ఊటీ, కొడైకెనాల్‌లాంటి హిల్ స్టేషన్ల బాటపడుతున్నారు భారతీయులు. ఎండల విషయం పక్కన పెడితే ఇరవై నాలుగు గంటలు మంచు కురిసే దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది. ఇవి ప్రపంచంలోనే అత్యంత చల్లని నగరాలు.. ఈ మండుటెండల్లో వెళ్లి వేసవిని కాస్త చల్లగా మార్చుకోండి. ఈ హాట్ సమ్మర్.. కూల్ ప్రదేశాల గురించి చదివి.. వీలైనప్పుడు ఓ ట్రిప్పేసి రండి..

**అస్తానా, కజకిస్థాన్...** అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.

**వెర్కోయాన్స్, రష్యా...** ఒమైకాన్ పక్కనే ఉన్న వెర్కోయాన్స్ కూడా అతి చల్లని నగరాల్లో ఒకటి. చలికాలంలో రాకపోకలన్నీ స్తంభించిపోతాయి. యానా నది మీద ప్రయాణ రాకపోకలు జరుగవు. కేవలం హెలిక్యాప్టర్ల ప్రయాణమే సాధ్యమవుతుంది. అదొక్కటే ఏకైక మార్గం. ఇక్కడి జీవితాలు చాలా భిన్నంగా ఉంటాయి. గుడారాలు వెచ్చగా ఉండడం కోసం 24 గంటలు మంటలు పెట్టుకొని జీవిస్తారు. ఇక్కడి జనాభా కూడా చాలా తక్కువ. కేవలం 1300 మంది నివసిస్తారిక్కడ. వేట ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి.

**స్నాగ్, కెనడా...** ఇదొక చిన్న గ్రామం. కెనడాలోని యుకున్లోని అలస్కా హైవే వద్ద ఉన్నది. ఇక్కడి ప్రజలు చలికాలంలో అసలు బయట కనిపించరు.కారణం చలికి తట్టుకోలేకపోవడం. వృత్తులకు, వ్యాపారాలకు సెలవులు ప్రకటించి ఇండ్లలో ఉండిపోతారు.ఉలాన్బాతర్, మంగోలియా 13 లక్షల మంది నివాసముండే పెద్ద నగరం. మంగోలియా రాజధాని కూడా ఇదే. గుడారాల ముందు బొగ్గులతో నిప్పులను తయారు చేసుకొని వెచ్చదనంతో ఉంటారు. చలికాలంలో ఇక్కడి ప్రజలు ఇండ్లలోనే ఉంటారు. ఇక్కడి ప్రజలను వేరే దేశాలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నది అక్కడి ప్రభుత్వం.

**ఒమైకాన్, రష్యా...** ఆర్కిటిక్ సర్కిల్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో 500 మంది జనాలు మాత్రమే నివసిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతి చల్లని ప్రదేశం. ఇక్కడ జనవరి ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. 1933లో అత్యల్పంగా ఉష్ణోగ్రత మైనస్67.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇక్కడ వ్యవసాయం చేయడం సాధ్యం అవదు. వెచ్చగా ఉండడానికి ఎక్కువ చేపలను ఆహారంగా తీసుకుంటారు.

# 'కుబేర' రంగంలోకి దిగేది అప్పుడేనా?




కోలీవుడ్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ములా దర్శకత్వంలో కుబేర పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇది ముంబై బ్యాక్ డ్రాప్ మాఫియా స్టోరీ. ఇప్పటికే షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం చివరి దశ షూటింగ్ దశలో ఉందీ సినిమా. ప్రధాన పాత్ర ధారులపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున, ధనుష్ మునుపెన్నడు పోషించని పాత్రలు పోషిస్తున్నారు. ఇరువురి ఫస్ట్ లుక్ పోస్టర్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఇంత వరకూ రిలీజ్ తేదీపై సరైన క్లారిటీ రాలేదు. తాజాగా దానికి సంబంధించిన లీకులు అందుతున్నాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గట్టు పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్లాన్ చేసుకుని మేకర్స్ ముందుకెళ్తున్నట్లు సమాచారం. శేఖర్ కమ్ములా యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. ఇలాంటి జానర్లో కమ్ములా ఇంతవరకూ సినిమా చేయలేదు. ఆయన సినిమాలు ఇంతవరకూ సాఫ్ట్ గానే కనిపించాయి. హీరోలు ఫైటింగ్ లు చేయడం అన్నది ఏ సినిమాలో లేదు. తొలిసారి ఆయన మార్క్ ని పక్కనబెట్టి దర్శకుడిగా కొత్తగా ట్రై చేస్తున్నారు. అయితే ఆ ప్రయత్నం ఇన్నోవేటివ్ గా ఉంటుంది అన్నది ప్రేక్షకుల నమ్మకం. లీడర్ ఆనంద్ లాంటి కెరీర్ ఆరంభంలో చేసిన చిత్రాలతోనే కమ్ములా అంటే మార్కెట్ లో ఓ బ్రాండ్ పడి పోయింది. ఆయన చేసిన సినిమాలు డిజాస్టర్ అయిన చరిత్ర ఇంత వరకూ ఏ సినిమాకు లేదు. హిట్...యావరేజ్ గా ఆడిన చిత్రాలే. ఈసారి కుబేర కోసం ఏకంగా ఇద్దరి స్టార్లను రంగంలోకి దించి చేస్తున్నారు. దీంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి.

# గ్లామర్ గాలిలో కీర్తి విశ్వరూపం.. క్లిక్కయ్యేనా?



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వరుణ్ ధావన్ కి జోడీగా ఈ చిత్రంలో కీర్తి సురేష్ నటించింది. డిసెంబర్ 20న ఈ మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. అట్లీ ఈ సినిమాని హిందీలో భారీ బడ్జెట్ తో నిర్మించారు. విజయ్ 'తెరి' మూవీకి రీమేక్ గా ఈ చిత్రం తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కీర్తి సురేష్, వరుణ్ ధావన్ మీద చిత్రీకరించిన డ్యూయెట్ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.ఇక ఈ సాంగ్ లో కీర్తి సురేష్ గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అలాగే ఆమె బోల్డ్ లుక్స్ ఇప్పుడు సౌత్ లో చర్చనీయాంశంగా మారాయి. నిజానికి కీర్తి సురేష్ సౌత్ లో ఇప్పటి వరకు గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ లో కనిపించలేదు. ఎక్కువగా పక్కింటి అమ్మాయి తరహా పాత్రలు చేసింది. కొన్ని సినిమాలలో గ్లామర్ రోల్స్ చేసిన కూడా మరీ శృతి మించి అందాల ప్రదర్శన చేయలేదు. 'సర్కారువారిపాట' సినిమాలో కీర్తి సురేష్ గ్లామర్ రోల్ లోనే ఆల్ట్రా మోడ్రన్ అమ్మాయిగా కనిపించింది. ఇందులో మోడ్రన్ అవుట్ ఫిట్ లలో కీర్తి సురేష్ కనిపించిన మరీ ఘాటైన లుక్స్ లో అయితే కాస్ట్యూమ్స్ వేయలేదు. కానీ 'బేబీ జాన్' కోసం ఆమె పెట్టుకున్న హద్దులు బ్రేక్ చేసిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. బాలీవుడ్ ఆడియన్స్ కి ఎట్రాక్ట్ చేసే విధంగా కంప్లీట్ హీటెక్కించే బోల్డ్ లుక్స్ తో సాంగ్ లో కీర్తి సురేష్ కనిపిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. నిజానికి 'బేబీ జాన్' టీజర్ లో కీర్తి సురేష్ క్యారెక్టర్ ని అంతగా రివీల్ చేయలేదు. అయితే సడెన్ గా నైన్ మాటక్క సాంగ్ తో అందరికి షాక్ ఇచ్చింది. ఇందులో డాన్స్ పెర్ఫార్మెన్స్ తో కీర్తి సురేష్ మెప్పించడమే కాకుండా అదిరిపోయే గ్లామర్ అవుట్ ఫిట్ లతో కాస్తా బోల్డ్ గా కనిపించి మెస్మరైజ్ చేసింది. కీర్తి సురేష్ లో ఇప్పటి వరకు చాలా మంది ఇలాంటి యాంగిల్ ని చూడలేదు. అయితే క్యారెక్టరైజేషన్ కి తగ్గట్లుగా తనని తాను మార్చుకోవడానికి సిద్ధం అని 'బేబీ జాన్' తో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. అనుపమ పరమేశ్వరన్ కూడా కెరియర్ ఆరంభంలో సింపుల్ పాత్రలలోనే ఎక్కువగా కనిపించింది. అయితే రౌడీ బాయ్స్, టిల్లు స్క్వేర్ మూవీస్ లో గ్లామర్ డోస్ పెంచడంతో పాటు పాటు ఇంటిమేట్ సన్నివేశాలు కూడా చేసింది. ట్రెండ్ కి తగ్గట్లుగా మనల్ని మనం మార్చుకోవాలని అనుపమ చెప్పింది. అలాగే కీర్తి సురేష్ కూడా బాలీవుడ్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేయడానికి తనలోని గ్లామర్ యాంగిల్ ని బయటకి తీసుకొచ్చి ఉంటుందని అనుకుంటున్నారు. గతంలో తాప్సి కూడా సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత బికినీ వేసింది. అయితే ఆమె స్టార్ హీరోయిన్ గా నిలదొక్కుకోలేకపోయింది. మరి కీర్తి సురేష్ కెరియర్ ఎలా ఉంటుందనేది చూడాలి.



# అందాల సికిందర్ మిర్రర్ సెల్ఫీ

హిందీ ప్రేక్షకులకు బుల్లితెర ద్వారా చేరువ అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. యే మేరీ లైఫ్ హై టీవీ సిరీస్‌లో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న షామా బుల్లి తెరపై తక్కువ సమయంలోనే స్టార్‌గా గుర్తింపు సొంతం చేసుకుంది. హీరోయిన్‌గా ఇండస్ట్రీలో అడుగు పెట్టినా అదృష్టం కలిసి రాకపోవడంతో సీరియల్స్‌కి పరిమితం అయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈమె షేర్ చేస్తున్న ఫోటోలు పిచ్చెక్కిస్తున్నాయి. బాబోయ్ ఇదేం అందం అంటూ ప్రతి ఒక్కరూ షాక్ అయ్యే స్థాయిలో షామా సికిందర్ ఫోటోలను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. టీవీ స్టార్‌గా ఎన్నో అవార్డులు, గౌరవాలు సొంతం చేసుకున్న షామా సికిందర్ కొన్ని సీరియల్స్‌లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటించడం ద్వారా మరింతగా ప్రేక్షకులకు చేరువ అయింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎన్నో సార్లు నెగటివ్ పాత్రల్లో నటించిన ఈమె సినిమాల్లో కొన్ని సార్లు కనిపించినా పలు చిన్న ఆఫర్లను తిరస్కరించిందట. హీరోయిన్‌గా సినిమాల్లో ఆఫర్లు వస్తే నటించేందుకు ఓకే చెప్పాలనే ఉద్దేశ్యంతో చిన్న పాత్రలకు నో చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి షామా సికిందర్ బుల్లి తెర ద్వారానే పెద్ద స్టార్‌గా గుర్తింపు దక్కించుకుని హీరోయిన్స్ స్థాయిలో పేరు సొంతం చేసుకుంది. తాజాగా సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి అందంకు ప్రతి ఒక్కరు ఫిదా అవ్వాల్సిందే. ఈ అందాల ముద్దుగుమ్మ షామా సికిందర్ రెగ్యులర్‌గా షేర్ చేసే పోటోలతో పోల్చితే ఈసారి ఇంకాస్త ఎక్కువ అన్నట్లుగా అందాల ఆరబోత చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. మిర్రర్ సెల్ఫీతో నెటిజన్స్‌ని కవ్విస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు, సీరియల్స్ చేయాలని అభిమానులతో పాటు నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా కామెంట్స్ చేస్తున్నారు. ఎనర్జిటిక్ స్టెప్పులతో ఆకట్టుకున్న 'రాబిన్‌హుడ్' జోడీ! 1998లో ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన హిందీ సినిమా ప్రేమ్ అగ్గన్‌తో 16 ఏళ్ల వయసులోనే షామా సికిందర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఎంతో మంది హాజరు అయిన ఆడిషన్స్‌లో షామా సికిందర్‌ను చూసి ఫిరోజ్ ఖాన్ నచ్చి మెచ్చి అవకాశం ఇచ్చారట. అప్పటి నుంచి ఇండస్ట్రీలో ఏదో ఒక రకంగా కొనసాగుతూనే ఉంది. మూడు దశాబ్దాల కెరీర్‌లో నార్త్ ఇండియాలో ప్రేక్షకులను ఈమె ఎంటర్‌టైన్ చేస్తూనే వచ్చింది. తాజాగా మరోసారి ఈమె సోషల్ మీడియా ద్వారా ఇలా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది.